


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




సోమవారం 10 ఆగష్టు 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 3

## కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక







**-అధ్యక్షులుగా వెంపటి రమేష్ ప్రధాన కార్యదర్శిగా పాలవరపు నరసింహారావు**
**-కోశాధికారిగా చల్లా విశ్వనాథం ఎన్నిక**

భానుపురి/సూర్యాపేట ప్రతినిధి

కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ ఎన్నికలను ఆదివారం జిల్లా కేంద్రంలోని కిరాణా అండ్ ఫాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ భవన్‌లో నిర్వహించారు. సంఘ నూతన అధ్యక్షులుగా వెంపటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా పాలవరపు నరసింహారావు, కోశాధికారిగా చల్లా విశ్వనాథం ఎన్నికయ్యారు.అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల పదవులకు ఎన్నికలు జరగగా, కోశాధికారి పదవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్ష పదవికి పోటీ చేసిన వెంపటి రమేష్ కు 121, బొమ్మిడి అశోక్ కు 75 ఓట్లు రాగా వెంపటి రమేష్ 46 ఓట్లతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసిన పాలవరపు నరసింహారావుకు 144 ఓట్లు, వెన్న నరేష్ రెడ్డికి 50 ఓట్లు రాగా పాలవరపు నరసింహారావు 94 ఓట్లతో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తమ గెలుపుకు సహకరించిన సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. అందరిని కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు. ప్రతి సంఘ సభ్యునికి న్యాయం చేసేలా అందరి సహకారంతో సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామన్నారు. అనంతరం స్వీట్లు పంచుకొని బాణాసంచా కాల్చి సంబరాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ ఎన్నికల నిర్వహణ అధికారిగా నీలా శ్రీనివాస్, సహాయకులుగా మహేం దర్కర్ వెంకట్రావు, సంకురశెట్టి చంద్ర శేఖర్, యామ సుధాకర్, బిక్కుమల్ల సంతోష్ వ్యవహరించారు. ఈ కార్య క్రమంలో నాయకులు పోతుగంటి వెంకటేశ్వర్లు, వెన్న రవీందర్ రెడ్డి, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, గుండా వెంకన్న, చల్లా లక్ష్మయ్య, వెంపటి నాగరాజు, డోగుపర్తి ప్రవీణ్, సోమ ప్రవీణ్ కుమార్, కొత్తూరు రాజు, బెలిదె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలి







**-పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక చేయూత**
**-ఆర్థిక సహాయం అందజేసిన ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ కోశాధికారి శ్రీకాకోళ్లపు చలపతిరావు**

భానుపురి/సూర్యాపేట టౌన్

ఉన్నత చదువులకు పేదరికం అడ్డుకావద్దని ఆర్థిక సహాయం అందజేసినట్లు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి శ్రీ కాకోళపు చలపతిరావు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని సాయి సదన్ అపార్ట్మెంట్ లో ముగ్గురు పేద ఆర్యవైశ్య విద్యార్థుల ఉన్నత చదువులకు శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ఆధ్వర్యంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి శ్రీకాకోళపు చలపతిరావు సులోచన దంపతులు రూ.30వేలు ఆర్థిక సహాయం అందించి మాట్లాడారు. పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఎల్లప్పుడూ తాము అండగా ఉంటామని తెలిపారు.కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేలా విద్యార్థులు కష్టపడి చదవాలని అన్నారు. ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు.బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న బుస్సా జ్ఞాన సాయికి రూ.15వేలు, ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న వీర్లపాటి జయశ్రీకి రూ.10వేలు, ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న రాచూరి సహస్రకు రూ.5వేలు అందించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శ్రీకాకోళపు రాఘవేంద్ర, భవాని, సింగిరి కొండ సుకుమార్, శ్రీ వాసవి సేవా సమితి ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, వెంకటరమణ, విద్యార్థుల కుటుంబ సభ్యులు బుస్సా వీరకుమార్,రాచూరి పూర్ణచందర్,వీర్లపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎరువుల వినియోగం

**-ఇఫ్కో జిల్లా మేనేజర్ వెంకటేష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

భానుపురి/ సూర్యాపేట టౌన్




రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎరువులను సక్రమంగా వినియోగించాలని కేవీఆర్ గడ్డిపల్లి శాస్త్రవేత్త, అధికారి నరేష్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్టార్ బ్లాంకెట్ హాల్ లో ఇఫ్కో జిల్లా మేనేజరు వెంకటేష్ ఆధ్వర్యంలో ఎరువులపై డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నానో ఎరువుల వినియోగం, వాటి ప్రయోజనాలపై డీలర్లు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. రైతులకు నానో ఎరువుల వినియోగ విధానం, ప్రయోజనాలను వివరించి శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేసేలా అవగాహన కల్పించాలని కోరారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ సాగు ఖర్చులు తగ్గించుకుని, అధిక దిగుబడులు సాధించేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. అలాగే ఇస్కో ఎరువులను వినియోగించే రైతులకు సంకట హరణ ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని రైతులకు వివరించి, ఎరువుల వినియోగంతో పాటు బీమా ప్రయోజనాన్ని కూడా పొందేలా డీలర్లు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఇఫ్కో జిల్లా మేనేజర్ వంశీ, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



భానుపురి/సూర్యాపేట టౌన్



కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ అవసరమైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని కౌన్సిలర్లు తన్వీర్ హుస్సేన్, బానోత్ సైదులు సూచించారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కుడకుడ రోడ్డు నందు అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ శంకర కంటి హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా కంటి సమస్యలు పెరుగుతున్నాయని, చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన అనారోగ్యాన్ని నివారించవచ్చన్నారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 220 మందికి కంటి పరీక్షలు చేయగా 42 మందికి ఆపరేషన్లు అవసరం ఉన్నదని, వారిని రేపు ఉదయం హైదరాబాదుకు తీసుకెళ్ళి ఆపరేషన్ చేపిస్తామని అక్షర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రుద్రంగి కాళిదాసు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మందడి రమాదేవి, డాక్టర్స్ నుమాన్, అనిల్, అక్షర ఫౌండేషన్ సభ్యులు బత్తుల దామోదర్ రెడ్డి, నరాల తిరుమలరెడ్డి, షేక్ నజీర్ పాషా, గడ్డం వీరబాబు, క్యాంపు ఇంచార్జి నాయిని స్టాలిన్, రమేష్, అక్షయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజసేవయే లక్ష్యంగా శ్రీ వాసవి సేవాసమితి సేవలు




భానుపురి /సూర్యాపేట టౌన్

సమాజసేవయే లక్ష్యంగా శ్రీ వాసవి సేవా సమితి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి సేవాసమితి జిల్లా కార్యాలయంలో శ్రీ వాసవి సేవా సమితిలో సభ్యత్వం తీసుకున్న సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాసవి సేవాసమితిలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందని, ఈ గుర్తింపు కార్డు ద్వారా హైదరాబాదులోని రెండు కార్పొరేషన్ ఆసుపత్రులతో పాటు కర్నూలు ,వనపర్తి హాస్పటల్లో ఫీజు రాయితీ కలదని తెలిపారు. సమాజ సేవ చేయాలనీ ఆసక్తి ఉన్నవారు శ్రీ వాసవి సేవాసమితిలో సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్, బిక్కు మల్ల సంతోష్ కుమార్, శ్రీరంగం రాము, చిల్ప అశ్విని కుమార్, మిట్టపల్లి రమేష్, గుండా కృష్ణ, కోటా శివ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి




భానుపురి /సూర్యాపేట టౌన్

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పోతు భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ఆవిర్భావం ఎంతో సంతోష కరమైన విషయమన్నారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ స్థాపించిన యువజన కాంగ్రెస్ ద్వారా ఎంతోమంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. యువజన కాంగ్రెస్‌లో పదవులు పొందిన నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. ప్రజల సమస్యలను స్వయంగా వారి వద్దకు వెళ్లి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ తరపున ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. 2028--29లో తెలంగాణలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేలా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తమ వంతు కృషి చేయాలని కోరారు. జిల్లా ముద్దుబిడ్డ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భవిష్యత్‌లో ఎమ్మెల్యేగా చూడాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని పేర్కొన్నారు. యువతకు కాంగ్రెస్‌లో సముచిత ప్రాధాన్యం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలైన యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు. దివంగత నేత రాంరెడ్డి దామోదర్‌రెడ్డి నాయకత్వంలో యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐలో పనిచేసిన నాయకులకు సముచిత స్థానం కల్పించారని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కూడా యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులకు తగిన ప్రాధాన్యం ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగుల వాసు, బానోత్ సైదులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతమల్ల రమేష్, జానయ్య, నరేందర్ నాయుడు, సాయి నేత, నారాయణ, దివ్య, మాధవరెడ్డి, సమీర్, అనిల్, నరేష్, శివ, మధు, శివమణి, సుధీర్, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ను గెలిపించాలి

## -సూర్యాపేట ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

భానుపురి /సూర్యాపేట టౌన్




సూర్యాపేట ఆర్టీసీ డిపోలో కార్మికులతో జరిగిన సమావేశంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు మాట్లాడుతూ సమ్మె సందర్భంగా జరిగిన చర్చల గురించి మరియు రాబోయే ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ బస్సు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కార్మికులకు వివరించారు. ఆదివారం నాడు ఎఐటీయూసీ ఆఫీస్ సూర్యాపేట నందు టీజీఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ సూర్యాపేట డిపో జనరల్ బాడీ సమావేశం డిపో అధ్యక్షులు నేలపట్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సూర్యాపేట డిపో ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ వారు మరియు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ముఖాముఖి కార్యక్రమం జయప్రదం చేశారు. రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్. రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ రీజియన్ వ్యాప్తంగా కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ పోరాటాలు చేసి అనేక హక్కులు సాధించి పెట్టిందని కావున రాబోయే ఎన్నికల్లో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కి సూర్యాపేట డిపో కార్మికులందరూ బస్సు గుర్తు పై ఓటు వేసి విజయం చేకూర్చాలని తెలియజేశారు. తదనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఎంప్లాయిస్ యూనియన్ సూర్యాపేట డిపో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సూర్యాపేట డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా దంతాల రాంబాబు ఏఐటి యుసి జిల్లా కార్యదర్శి సూర్యాపేట డిపో ఎంప్లాయిస్ యూనియన్ సలహాదారులుగా నేలపట్ల సైదులు ని ఎంప్లాయిస్ యూనియన్ సూర్యాపేట డిపో అధ్యక్షులుగా వాంకుడోతు సేవ్య, ప్రధాన కార్యదర్శిగా లక్కమల్ల రాజశేఖర్ డిపో కోశాధికారిగా విజయ్ తో పాటు 14 మందితో కమిటీ వేశారులి. ఈ సమావేశంలో నల్లగొండ ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ అధ్యక్షులు జమాల్ గౌడ్ కార్యదర్శి ఎన్.ఆర్.సి.రాజు నల్లగొండ డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బి.ఎస్. రెడ్డి లతోపాటు సుమారు 20 మంది కార్మికులు పాల్గొని జనరల్ బాడీ సమావేశం జయప్రదం చేశారు.

# గోదావరిఖని లో ముత్యంరాజు గురుస్వామి కి సన్మానం

భానుపురి/గోదావరిఖని



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లో జరిగిన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణా రాష్ట్ర కార్యవర్గ సమావేశం, జిల్లా కమిటీ ఎన్నికల సందర్భంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్. రంగు ముత్యం రాజు గురుస్వామి ని కమిటీ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ టీ వి పుల్లం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర లలో ధర్మ ప్రచార సభ ద్వారా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అయ్యప్ప తత్త్వం భక్తుల చేరువకు తీసుకు వెళ్ళాలాని కోరారు. హిందూ దర్మం పరిరక్షనకు ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు కృషి చేయాలన్నారు. నారాయణ తోడ్ లో నిర్వహిస్తున్న ఏ బి ఏ పి అన్నదానం భవన నిర్మాణానికి, అన్నదానం నకు భక్తులు సహకరించాలని కోరారు.ఈ సందర్బంగా తనను సన్మాంచిన పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులకు ముత్యం రాజు కృతజ్ఞతలు తెలిపారు.

# సభ్యత్వ ధ్రువీకరణ ఆధారంగానే చేయూత పెన్షన్ అందించాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకంలో చేనేత కార్మికుల పట్ల సమాన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చేనేత పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ యలగందుల సాయినేత ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్లు గీత కార్మికులకు వారి సహకార సంఘ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్నే అర్హతకు ప్రామాణికంగా గుర్తిస్తుండగా, చేనేత కార్మికులకు మాత్రం చేనేత & జౌళి శాఖ ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేయడం సమంజసం కాదని అన్నారు. చేనేత సహకార సంఘాల్లో సభ్యుల పూర్తి వివరాలు, సభ్యత్వం, వృత్తి సంబంధిత సమాచారం అధికారికంగా నమోదు చేయబడి ఉంటుందని, అలాంటి పరిస్థితిలో సహకార సంఘ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్ని అంగీకరించకుండా అదనంగా శాఖ ధ్రువీకరణ కోరడం వల్ల పేద చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందు వల్ల చేనేత సహకార సంఘ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్నే చెల్లుబాటు అయ్యే ఆధారంగా గుర్తించి, సహకార సంఘంలో సభ్యత్వం కలిగి 50 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన పేద చేనేత కార్మికులందరికీ చేయూత పెన్షన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశంపై సూర్యాపేట జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించి, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# గుంటలను పూడ్చి, నీళ్ళు నిలువకుండ చేయాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సూర్యాపేట పట్టణంలో చేస్తున్న పాదయాత్రలో భాగంగా ఆదివారం కుడ కుడ రోడ్డులో పాదయాత్ర చేస్తూ సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ఈ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిందని ఆవేదన చెందారు. ప్రధానంగా భారత్ పెట్రోల్ బంక్ చుట్టుపక్కల ప్రాంతంలో చికెన్ షాప్ లో మటన్ షాపుల వ్యర్థాలతో నిండిపోయి దుర్వాసన వెదజల్లు తుందని అన్నారు. ఫలితంగా ప్రజలు ఈగలు దోమల కాట్లకు గురి అవుతూ రోగాల పాలవుతున్నారని అన్నారు. అదేవిధంగా వైన్ షాపు దగ్గర రాత్రి 9 గంటల తర్వాత ఖాళీ సీసాలు షాపుల ముందు పడవేస్తున్నారని దీని తోటి ప్రతి ఒక్కరికి ఇబ్బంది అవుతుందని అన్నారు. కుడకుడ రోడ్ లో అనేక చోట్ల గుంతలు పడి,నీళ్ళు నిలిచి వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని ఆవేదన చెందారు. ఈ సమస్యలపై గతంలో అనేక సార్లు ధర్నాలు చేసి, అధికారుల దృష్టికి తీసుకుపోయినా తాత్కాలికంగా మట్టి పోసి వదిలేస్తున్నారన్నారు. కానీ దానికి శాశ్వతంగా పరిష్కారం చూపించలేని నాయకులు తక్షణమే రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే గుంటలను పూడ్చివేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు. అదే విధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే వేల సంఖ్యలో వాహనాలు వెళ్లే సూర్యాపేట కొత్త బస్టాండ్ నుండి ఐలాపురం ఫ్లైఓవర్ వరకు ఉన్న కుడ కుడ రోడ్ ను నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించి ప్రయాణికులకు ఇబ్బందిగా కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. లేనియెడల రాబోవు రోజులలో ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, పిఓడబ్ల్యు జిల్లా నాయకులు ఐతరాజు పద్మ, పార్టీ నాయకులు మోహన్, నారాయణ, అనసూర్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గాదేవికి ఆషాఢ మాస బోనాలు





కట్టంగూర్, ఆగస్టు 9 :

మండల కేంద్రంలో ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో కొలువై ఉన్న దుర్గాదేవి ఆలయంలో ఆషాడం మాసం ఆదివారం సందర్భంగా శాకంబరీ ఉత్సవాలలో భాగంగా బోనాల ను సమర్పించారు. డప్పు చప్పులతో, భక్తిశ్రద్ధలతో బోనాలను శిరస్సుపై ధరించి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు. దుర్గఅమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేక అలంకరణ చేశారు. దుర్గాదేవి భక్తులకు శాకంబరీ దేవిగా దర్శనం ఇచ్చారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ, అశ్విన్ శర్మల ఆధ్వర్యంలో అమ్మవారికి మహిళలు కుంకుమార్చన చేశారు. ఏకాదశి సందర్భంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఉత్సవమూర్తులకు సహస్ర పుష్పార్చన, వార్షిక ఏకాదశి హోమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్, ఉప సర్పంచ్ గుండు రాంబాబు, గౌడ సంఘం అధ్యక్షుడు కొంపెల్లి యాదయ్య, బొడ్డుపల్లి సైదులు, ఆలయ కమిటీ సభ్యులు రెడ్డిపల్లి వీరస్వామి, చిక్కు బుచ్చిబాబు, రెడ్డిపల్లి సైదులు, బందారు అరుణ్, కాపుగంటి నరేష్, కొల్లూరి శివప్రసాద్, కొంపెల్లి లక్ష్మయ్య, చెరుకు వెంకన్న, కొత్త రామమూర్తి, ఇల్లెందుల రామ్మూర్తి తదితరులున్నారు.

# 54 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత- నలుగురు నిందితుల అరెస్టు

భానుపురి/ యాదాద్రి భువనగిరి:

డ్రగ్స్ అక్రమ రవాణాపై యాదాద్రి-భువనగిరి పోలీసుల భారీ ఆపరేషన్ నిర్వహించి 54 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకొని, నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించారు ఈ కేసుకు సంబంధించి యాదాద్రి భువనగిరి జిల్లాఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి బీబీనగర్ పోలీసులు, ఎస్ ఓ టి సంయుక్త ఆపరేషన్ నిర్వహించి రూ.54 కోట్ల విలువైన 27 కిలోల మెఫెడ్రోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ తయారీ, రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా బీబీనగర్ పోలీసులు మరియు ఎస్ ఓ టి యాదాద్రి-భువనగిరి పోలీసులు సంయుక్తంగా భారీ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో 27 కిలోల నిషేధిత మెఫెడ్రోన్ డ్రగ్‌ను, సుమారు రూ.54 కోట్ల విలువైన మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకుని, అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈనెల 8న కొండమడుగు గ్రామ శివారులో ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, వీఎ-49-జఔ-1313 నంబర్ గల ఫార్చ్యూనర్ కారును పోలీసులు అడ్డుకుని తనిఖీ చేశారు. వాహనంలో 27 కిలోల మెఫెడ్రోన్‌తో పాటు డ్రగ్ తయారీలో ఉపయోగించే సుమారు 40 కిలోల అసిటోన్ లిక్విడ్ గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులు ఏ1 చేతన్ మధుకర్ మెశ్రామ్, (49) నాగ్‌పూర్, మహారాష్ట్ర, ఏ2. ముజామల్ హక్, ( 25) , మారిగావ్, అస్సాం, ఏ3. ఆకాశ్ అశోక్ గవాండే, (31) , నాగ్‌పూర్, మహారాష్ట్ర, ఏ4. ఉప ద్రష్ట రమణ మూర్తి, ( 65) , చందానగర్, హైదరాబాద్లను అరెస్టు చేశారు పరారీలో ఉన్న మరో నలుగురు నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కేసులో పోలీసులు స్వాధీన చేసుకు న్నవి: 27 కిలోల మెఫెడ్రోన్ సుమారు రూ.54 కోట్ల విలువ, 40 కిలోల అసిటోన్ లిక్విడ 6 సెల్‌ఫోన్లు,- వీఎ-49-జఔ-1313 నంబర్ గల ఫార్చ్యూనర్ కారు- వేటుకూరి ల్యాబ్స్‌లోని రియాక్టర్, సెంట్రి ఫ్యూజ్ మరియు ఇతర డ్రగ్ తయారీ పరికరాలు తయారు చేసిన డ్రగ్‌ను కొండమడుగు నుంచి నాగ్‌పూర్‌కు తరలించి అక్కడ పంపిణీ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు విచారణలో తేలింది. నిందితుల సమాచారం మేరకు పోలీసులు వేటుకూరి ల్యాబ్స్‌కు వెళ్లి తనిఖీ చేయగా, డ్రగ్ తయారీలో ఉపయోగించిన రియాక్టర్, సెంట్రిఫ్యూజ్ తదితర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన అనంతరం కంపెనీని చట్ట ప్రకారం సీజ్ చేయడానికి చర్యలు తీసుకోబడతాయి. అరెస్ట్ చేసిన నిందితులను కోర్టులో హాజరుపరచగా, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.



# ఎర్రవల్లి ఫామ్ హౌస్ కు తరలి వెళ్లిన సూర్యాపేట బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు



భానుపురి /సూర్యాపేట టౌన్

తెలంగాణ ఉద్యమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించడానికి నర్సంపేటకు వెళ్తున్న బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు మద్దతుగా సూర్యాపేటకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు తరలివెళ్లారు. తమ ఉద్యమ నాయకుడికు జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ మద్దతు, అభివాదం తెలిపినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం కౌన్సిలర్ ఈద ప్రవీణ్ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగాల సంఖ్య పెంచాలి



భానుపురి/హైదరాబాద్

రాష్ట్రంలో తక్షణమే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు మరోసారి రోడ్డెక్కారు. ఆదివారం సిటీ సెంట్రల్ లైబ్రరీ నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఆందోళనకు దిగారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే గ్రూప్స్, మెగా డీఎస్సీ నోటిఫికేషన్లు జారీ చేయాలని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. అలాగే ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల సంఖ్యను పెంచడంతో పాటు వయోపరిమితిని సడలించాలని ప్లకార్డులు చేతబూని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# “యువతే దేశ భవిష్యత్”

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



భానుపురి/ మిర్యాలగూడ

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ నందు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ తో కలిసి యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్ఆర్ మాట్లాడుతూ “యువతే దేశ భవిష్యత్” అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యువతకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సేవా రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఐకమత్యంతో ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ హాజాద్దీన్, నాయకులు చిలుకూరి బాలకృష్ణ, నూకల వేణుగోపాల్ రెడ్డి, మోయిజ్, కోడిరెక్క ఇంద్ర కుమార్, షేక్ పర్వేజ్ ఖాన్, జాస్తి అమర్ తదితరులు పాల్గొన్నారు.